# చినరాజప్పను కలిసిన ఆలమూరు టిడిపి నాయకులు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12;** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్పను గురువారం ఆయన స్వగృహంలో ఆలమూరు టిడిపి నాయకులు కలిశారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చినరాజప్పను ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,,ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్ల బాబు,తెలుగు యువత నాయకుడు వైట్ల అభిచౌదరి, మానేపల్లి శ్రీనివాస్ ఆయనను కలిసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమీక్ష






**కాకినాడ, పెన్ పవర్,మార్చి 12:** రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రెండో రోజు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో పెట్టుబడుల ఆకర్షణ, వైద్య సేవల మెరుగుదల, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు, భూ పరిపాలన, ఆదాయార్జన శాఖల పనితీరు, విద్య మరియు నైపుణ్యాభివృద్ధి, ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు, వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పురోగతిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కర్రి సూర్యనారాయణమూర్తి కుటుంబానికి ముద్రగడ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 12:** కిర్లంపూడి మాజీ ఎంపీపీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దివంగత కర్రి సూర్యనారాయణమూర్తి(దత్తుడు) కుటుంబానికి మాజీ మంత్రి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం గురువారం పరామర్శించారు. సూర్యనారాయణమూర్తి, భార్య కర్రి సీతారత్నం ఇటీవల మృతి చెందారు. దీంతో సూర్యనారాయణమూర్తి ఇంటికి వెళ్లి ఆయన కుమారులు జగపతినగరం మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్,కర్రి సూర్యప్రసాద్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసారు. ఆయన వెంట ప్రముఖ పారిశ్రామికవేత్త గణేసుల రాంబాబు, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, పీలా రమణ,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 12 :** బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని, తద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె. శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్రోల్ మెంట్ స్పెషల్ డ్రైవ్, ఆటో క్యాంపెయినింగ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని బడి ఈడు కలిగిన పిల్లలను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే లక్ష్యంతో ఈ ఆటో క్యాంపెయినింగ్ నిర్వహిస్తున్నామని, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పెద్దాపురం అర్బన్ ప్రాంతంలో నివసిస్తున్న తల్లిదండ్రులందరూ తమ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, తమ బిడ్డలను అక్కడ చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎదుగుదలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. పిల్లల ఎదుగుదలలో ప్రాథమిక విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతీ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఈరంకి ప్రభాకర్ శర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్లవరం, పెన్ పవర్, మార్చి 12:** అల్లవరం మండలంలోని కోడూరుపాడు గ్రామంలో జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గురువారం ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ పాల్గొని వైయస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరించి, అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు, జడ్పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి,వైసీపీ మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, కొమరగిరిపట్నం సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి, బెండమూర్లంక సర్పంచ్ బర్రె సీతారత్నం,ఎంపిటిసి సభ్యులు దొమ్మేటి శ్రీ శాంతి భవాని,పులుసుగంటి రాజేశ్వరి, గుత్తుల రాజు, కుడుపూడి సూర్యప్రకాశరావు,కర్రి వెంకటరామరాజు,సాధనాల శ్రీను, సాపే సత్యనారాయణ చొల్లంగి బాబి వైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మడికి గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం





**హౌస్ టాక్సులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి**
**ఎంపిడివో ఏ రాజు**

ఆలమూరు మండలంలోని మడికి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలోని రహదారుల సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్మాణ పనులను ఎంపీడీవో ఏ. రాజు స్వయంగా పర్యవేక్షిస్తూ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం వల్ల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో బురద సమస్య తగ్గి గ్రామాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలు హౌస్ టాక్సులను సకాలంలో చెల్లించాలని ఎంపీడీవో సూచించారు. పంచాయతీ అభివృద్ధి పనులు సజావుగా కొనసాగడానికి పన్నులు సమయానికి చెల్లించడం ఎంతో ముఖ్యమని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయిన తరువాత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రహదారి సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.

## మెర్లపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 12:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెల్లపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సెంటర్ లో ఉన్న వైఎస్సార్ పార్టీ స్థూపం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలిపే వీర్రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ స్థాపకుడు డాక్టర్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ బీసీ సెల్ నాయకుడు వంక రామకృష్ణ, ఉప్పులూరు నాని, బాలకృష్ణ, వేముల సూరిబాబు, సత్తిరాజు, సునీల్ రాజు

తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ముత్యాలమ్మ ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం





**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 12:**2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన పరిధిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పునఃనిర్మాణ పనులకుగురు వారం శ్రీకారం చుట్టారు. ఆలయ జీర్ణోద్ధరణ, కళాపకర్షణ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని తాత్కాలికంగా బాలాలయంలో ప్రతిష్ఠించారు.పుష్కరాల సందర్భంగా ర్యాలి గ్రామానికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయం పునర్నిర్మాణం పూర్తయిన తరువాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక గ్రామస్థులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈవో బి. వెంకటరమణమూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కోలంక సొసైటీ మహాజన సభలో కీలక తీర్మానాలు



**కాజులూరు, పెన్ పవర్, మార్చి 12:**కాజులూరు మండలం కోలంకలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కోలంక సొసైటీ వద్ద మహాజన సభ నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా 20262027 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను సభ ఆమోదించింది. అలాగే సొసైటీకి నూతన భవనం నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపింది. సభ్యుల వద్ద ఉన్న పాత బాకీల వసూళ్లపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. రైతులకు కొత్త అప్పులు అందించేందుకు కూడా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ గుబ్బల కృష్ణమూర్తి, సొసైటీ పర్సన్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, కాజులూరు మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, కోటిపల్లి డి.సి దాట్ల విజయగోపాల్ రాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు ఏ.జి.వి.ఎస్.ఎస్. రాజు, సొసైటీ సి.ఈ.ఓ బొండా రామన్న, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే కోలంక, పెద్దలంక, నామవానిపాలెం గ్రామాలకు చెందిన రైతులు ఈత మోహనరావు, దూడల రామగంగారావు, మేడిశెట్టి శంకరకృష్ణతో పాటు సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతుల అభివృద్ధి కోసం సొసైటీ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు తెలిపారు.

## ప్రత్తిపాడులో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





- నవరత్నాలు పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 12:**నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, వైఎస్ఆర్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో కులం, మతం, పార్టీ బేదం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి దొరబాబు, శేరు కృష్ణ, దాడిశెట్టి సూకపతి, కొట్టేటి రాయుడు, జువ్వల చినబాబు, దలే చిట్టిబాబు, లొండా బాబు, దేవర లక్ష్మణ్, శెట్టి సత్తిబాబు, అమరాది కాశీ, రంగనాదం అబ్బాయి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ పై తొలి అంతర్జాతీయ సదస్సు






**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 12:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ అంశాలపై నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ సదస్సు మార్చి 13 మరియు 14 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో దేశ విదేశాల నుండి నిపుణులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు 500 పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు అని తెలిపారు. ఈ సదస్సు ద్వారా ఫోరెన్సిక్, సైబర్ భద్రత మరియు డిజిటల్ నేరాల దర్యాప్తు రంగాల్లో జరుగుతున్న తాజా పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆవిష్కరణలు పంచుకోనున్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన ప్రముఖ నిపుణులు ముఖ్య ఉపన్యాసాలు, సాంకేతిక సెషన్ల ద్వారా ఆధునిక సాంకేతికతల వినియోగం, సైబర్ నేరాల విశ్లేషణ, డిజిటల్ ఆధారాల పరిశీలన వంటి అంశాలపై తమ అభిప్రాయాలను అంధరితో పంచుకోనున్నారు.ఈ రెండు రోజుల సదస్సులో పరిశోధన పత్రాలు ప్రదర్శనలు, చర్చలు మరియు పరస్పర మేధోమథనం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. దీనివల్ల విద్యార్థులు, పరిశోధకులకు కొత్త ఆలోచనలు మరియు పరిశోధన అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ అంతర్జాతీయ సదస్సు ఫోరెన్సిక్ సైన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాల్లో జ్ఞాన విస్తరణకు, అంతర్జాతీయ స్థాయి సహకారానికి దోహదం చేయనుంది.

## కొత్తపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా






### జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట,రావులపాలెం పెన్ పవర్ మార్చి 12**:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా రావులపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం కొత్తపేట సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తదనంతరం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, రోగులు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిర్లంపూడి ముద్రగడ నివాసంలో వైసిపి పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు టి జె ఆర్ సుధాకర్ బాబు.





**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 12:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో మాజీ మంత్రి,రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు, టి జె ఆర్ సుధాకర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ ఒక చరిత్రకారుడు, ఒక సామాజిక ఉద్యమకారుడు రాష్ట్ర మాజీ మంత్రి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మభంతో కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తుందన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయడమే కాకుండా, రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్ రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం,పార్టీ నాయకులు బెహరా దొరబాబు,అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో రోబోటిక్స్ వర్క్‌షాప్






**గండేపల్లి, పెన్ పవర్,మార్చి, 12** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఇన్నోవేటివ్ మేకర్స్ అండ్ ఇంజినీర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న "గెట్టింగ్ స్టార్టెడ్ విత్ రోబోటిక్స్" వర్క్‌షాప్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేయడంతో పాటు ప్రాథమిక ఎలక్ట్రానిక్ భాగాలు మరియు ఆర్డునో ఆధారిత ప్రాజెక్టులపై ప్రాయోగిక అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. శ్రీనివాస రెడ్డి, వైస్ చాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ డా. ఎ. రమేష్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిశోర్, ఐ.ఎం.ఈ. క్లబ్ ఇన్‌చార్జ్‌లు శ్రీ జైకిషన్ మరియు డా. సి.హెచ్. శ్రీ పోతు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు సిద్ధాంత జ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలు, ఆర్డునో ప్రోగ్రామింగ్, మరియు హార్డ్‌వేర్ ఇంటర్‌ఫేసింగ్ గురించి వివరించనున్నారు. అలాగే విద్యార్థులు ఆర్డునో బోర్డులు, సెన్సర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ భాగాలను ఉపయోగించి సరళమైన రోబోటిక్స్ ప్రాజెక్టులను రూపొందించే హ్యాండ్స్-ఆన్ కార్యకలాపాల్లో పాల్గొననున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని రోబోటిక్స్ మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై మరింత ఆసక్తి పెంపొందించుకుంటారని నిర్వాహకులు తెలిపారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పరీక్షలపై భయం విడనాడాలి



**ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలి**

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 12:**విద్యార్థులు పరీక్షలను భయంతో కాకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని విజయాన్ని సాధించాలని కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షలపై ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు "నా పరీక్ష నా విజయం" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను కొండబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ బాలికల ఉన్నత పాఠశాల,సాలిపేట బాలికల ఉన్నత పాఠశాల,గాంధీనగర్ పురపాలక ఉన్నత పాఠశాలలను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ మాత్రమేనని, విజయం సాధించడానికి క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి ప్రయత్నిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోగలరన్నారు. పరీక్షల పట్ల భయం విడనాడి, కష్టపడి చదివి ధైర్యంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఉపాధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి సుబ్బారావు, రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా కుమారి, పుష్పగిరి,సత్యనారాయణ రాజు, ఉపాధ్యాయ సిబ్బంది,స్థానిక నాయకులు విద్యాసాగర్,గిరి,శివ, వెంకటేశ్వరరావు, బూరయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం గురువారం జగ్గంపేట వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వైసీపీ జగ్గంపేట ఇన్చార్జి తోట నరసింహం, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ హాజరై వైసీపీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలకు వైసీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తోట నరసింహం మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలకు మేలైన పాలన అందించామన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2029లో జగన్ ను సీఎంగా గెలిపించుకోవాలని నరసింహం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు రావుల గణేష్ రాజా, గుర్రం మహాలక్ష్మి, కరుటూరి వీర్రాజు, భూమాడి గణపతి, సప్పా రఘు, పెద్దాడ రాజబాబు, మొగలి శ్రీనివాస్, సాపిరెడ్డి సత్తిబాబు, రావుల సురేష్ కుమార్, కాపవరపు ప్రసాద్, కాపవరపు రమణ, చింతా భద్రరావు, కూనిశెట్టి శ్రీను, బిందానపు పేర్రాజు, తిరుమలరాజు కృష్ణంరాజు, పినిశెట్టి లోవ, వానాది సుబ్రహ్మణ్యం తదితరు లు పాల్గొన్నారు.

# జాతీయ గణాంక కార్యాలయం నూతన భవన సముదాయం ప్రారంభం 14న

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 12:**కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జాతీయ గణాంక కార్యాలయం క్షేత్ర కార్యకలాపాల విభాగం, కాకినాడ నూతన భవన సముదాయం ప్రారంభోత్సవం మార్చి 14 శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు కార్యాలయ ఇంచార్జి బత్తుల శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడలోని సాల్ట్ కమిషనర్ కార్యాలయ కాంపౌండ్‌లోని జన్మభూమి పార్క్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ నూతన భవన సముదాయాన్ని న్యూ ఢిల్లీ హెడ్ ఆఫీస్‌కు చెందిన క్షేత్ర కార్యకలాపాల విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ సునీత భాస్కర్ ప్రారంభించ నున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. సతీష్, బెంగళూరులోని జోనల్ కార్యాలయం డీడీజీ అనుపమ్ లహరి, విశ్రాంత అధికారులు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# కంటి చూపును సైలెంట్‌గా హరించే వ్యాధి గ్లాకోమా- వైద్యుల అవగాహన



**కాకినాడ, పెన్ పవర్, మార్చి 12:**ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సందర్భంగా స్థానిక రామారావుపేటలోని జయంతి కంటి ఆసుపత్రిలో ప్రజలకు గ్లాకోమా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యులు డా.అడ్డాల సత్యనారాయణ,డా.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 12న ప్రపంచ గ్లాకోమా దినోత్సవాన్ని నిర్వహిస్తామని, కంటి చూపును సైలెంట్‌గా హరించే ఈ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. గ్లాకోమా అనేది కంటిలోని ఆప్టిక్ నర్వ్ దెబ్బతినే పరిస్థితి అని, సాధారణంగా కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల ఈ నరానికి నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడంతో దీనిని "చూపును దొంగిలించే నిశ్శబ్ద శత్రువు"గా పిలుస్తారని పేర్కొన్నారు. డా. శ్రీకాంత్ మాట్లాడుతూ గ్లాకోమా ప్రారంభంలో లక్షణాలు కనిపించవని, వ్యాధి ముదిరే కొద్దీ కంటి చూపు మసకబారడం, లైట్ల చుట్టూ రంగుల వలయాలు కనిపించడం, తీవ్రమైన కంటి నొప్పి మరియు తలనొప్పి, అకస్మాత్తుగా చూపు తగ్గడం, వాంతులు లేదా వికారం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. అలాగే 40 ఏళ్లు పైబడిన వారు, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర ఉన్నవారు, మధుమేహం లేదా రక్తపోటు ఉన్నవారు, కంటికి పాత గాయాలు ఉన్నవారు, ఎక్కువకాలం స్టెరాయిడ్ మందులు వాడేవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 40 ఏళ్లు దాటిన వారు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవాలని, కంటి ఒత్తిడిని కొలిచే టానోమెట్రీ పరీక్ష చేయించు కోవాలని తెలిపారు. వైద్యులు సూచించిన కంటి చుక్కల మందులను సమయానికి వాడాలని, గ్లాకోమాను ముందుగానే గుర్తిస్తే చికిత్స సులభమని, నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంధత్వానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గంపేట సత్తెమ్మ తల్లి గుడి వద్ద చండీయాగం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** జగ్గంపేట సత్యవేణిపేట వద్ద వెలిసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయం వద్ద జగ్గంపేట గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ చండీయాగం నిర్వహించడం జరిగిందని పురోహితులు మామిళ్ళపల్లి అయ్యప్ప స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లి సత్తెమ్మ అమ్మవారని ఆ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి ఏటా జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే ఈ సంవత్సరం కమిటీ సభ్యులందరూ మమేకమై గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ చండీయాగం నిర్వహించారని ఆయన తెలిపారు. వీటితో పాటు గణపతి హోమం, నవగ్రహ హోమం, వాస్తు హోమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రెసిడెంట్ మోరుకుర్తి రాజు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, మేకల సత్యనారాయణ, కొల్లు గంగాధర్, పళ్ళ వీరబాబు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో 50 అడుగుల అంబేడ్కర్ విగ్రహం నిర్మిస్తాం



**జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12**: జగ్గంపేట పోలవరం కాలువ వద్ద అంబేద్కర్ భవనం, 50 అడుగుల అంబేద్కర్ విగ్రహం, డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ కులస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవనం కోసం మీరు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారు కానీ జగ్గంపేట నియోజకవర్గంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయడం నా బాధ్యతని నేను తప్పనిసరిగా భవనంతో పాటుగా 50 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తానన్నారు. జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పేరు మీదుగా ఒక డిజిటల్ లైబ్రరీని కూడా ఏర్పాటు చేస్తానని ఆ లైబ్రరీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు విద్యావేత్తలు గా తయారవుతారని దానివలన సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ అంటే నాకు చాలా ఇష్టమని ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామంటే కారణం ఆయన కల్పించిన రాజ్యాంగమేనన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ భవనం పోరాట కమిటీ నాయకులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ పులి ప్రసాద్, దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు మురారి రవికుమార్, బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ సాదే నరేంద్రబాబు, టీడీపీ ఎస్సీ నాయకులు గుడాల రాంబాబు, దారా ఏసురత్నం, జగ్గంపేట మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, గొల్లపల్లి చక్రధర్, నాలుగు మండలాల దళిత గళం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** మండలంలోని మర్రిపాక 11కెవి విద్యుత్ ఫీడర్ నందు ఆర్డీఎస్ఎస్ వర్క్ కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మర్రిపాక గ్రామానికి, బోరులకు, రామవరం బోరులకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలి

- జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 12:** ఈ నెల 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో మరియు గ్రామాలలో ఉదయం 8 గంటలకు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించి, టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ పండుగ వాతావరణంలో జరుపుకోవాలని జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. జెండా దిమ్మలు లేని గ్రామాలలో ముందుగానే జనసేన పార్టీ జెండా దిమ్మలు ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు.

ప్రతీ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం పూర్తయిన అనంతరం జనసైనికులు అందరూ మండల హెడ్ క్వార్టర్స్‌లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ తుమ్మలపల్లి రమేష్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల హెడ్ క్వార్టర్స్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొంటారు.

14వ తేదీ ఉదయం 9 గంటలకు కిర్లంపూడి మండలం హెడ్ క్వార్టర్స్, ఉదయం 10 గంటలకు జగ్గంపేట టౌన్, ఉదయం 11 గంటలకు గండేపల్లి మండలం హెడ్ క్వార్టర్స్, మధ్యాహ్నం 12 గంటలకు గోకవరం మండలం హెడ్ క్వార్టర్స్ లో జరిగే కార్యక్రమాల్లో రమేష్ పాల్గొంటారు. ఈ కార్యక్రమాలలో జనసైనికులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఏలేశ్వరంలో ప్రజ్ఞా వికాసం పరీక్ష విజేతలకు బహుమతి ప్రధానం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 12:** స్థానిక జెడ్ పి పి గర్ల్స్ హైస్కూల్లో ప్రజ్ఞా వికాసం పరీక్ష విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతి ప్రధానం గురువారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల కన్వీనర్ అధ్యక్షులు జరిగిన కార్యక్రమంలో మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు విజేతలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు సి హెచ్ లోవరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞ వికాస పరీక్షలు విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడానికి చాలా బాగా ఉపయోగపడిందన అభిప్రాయపడ్డారు. విద్యార్థు లందరూ చదువు పట్ల దృష్టి పెట్టాలని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు,పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు అందరూ చదువుకు దగ్గర అవ్వాలని,సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని కోరారు. పుస్తకాలు తన నేస్తాలుగా చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థి జీవితానికి తోలి మెట్టు అన్నారు. ఏలేశ్వరం మండలం లో సుమారు 300 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం మండల స్థాయి ప్రజ్ఞా వికాసం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రథమ స్థాయి– తామరపల్లి సాహిత్య ( జెడ్ పి పి గర్ల్స్ హై స్కూల్), ద్వితీయ స్థాయి కె వంశీ శివ శ్రీ కుమార్ (శ్రీ చైతన్య స్కూల్) , తృతీయ స్థాయి జీ రాజేష్ (ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ )బహుమతులు సొంతం చేసుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా స్కూల్ లో స్కూల్ ప్రథమ స్థానం వచ్చిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ విపిన్ కుమార్ పాఠశాల మండల బహుమతులు ప్రకటించడం జరిగింది.

## నేడు ఏపీసీసీ అధ్యక్షురాలు పర్యటన

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 12 :** ఉపాధి హామీ పరిరక్షణ రాష్ట్ర యాత్రలో భాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో పర్యటించనున్నట్లు పెద్దాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రాజా కరుణాకర్ (సోనీ) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలతో షర్మిలరెడ్డి ముఖాముఖి నిర్వహించి ఈ పథకానికి గాంధీ మహాత్ముడి పేరును తొలగించడం, పని హక్కు అవసరం గురించి ప్రజలతో మాట్లాడతారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఏలేశ్వరం లో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 12:** ఏలేశ్వరం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. స్థానిక నర్సీపట్నం రోడ్ లో వైయస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పార్టీ పట్టణ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్రగడగిరి సూచనలతో ఏలేశ్వరం పట్టణ పార్టీ శ్రేణులతో ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం తథ్యమని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవిందు బాబు, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, జువ్విన వీర్రాజు, వాగు బలరాం,శిడగం రాజేశ్వరరావు, రాచర్ల రమేష్, పైల విజయ్, ఎండి. నూరేన్ ఖాన్, పలువురు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.



## గిరిబాబుని ప్రత్తిపాడు ఎమ్మెల్యే చేసే బాధ్యత మాది.

- జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మీరు తీసుకోండి.
- ముద్రగడను కోరిన వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 12:** ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ముద్రగడ గిరిబాబును గెలిపించే బాధ్యత వైసీపీ కార్యకర్తలతో పాటు,ఎస్సీ ఎస్టీ,బీసీ బడుగు బలహీన వర్గాల భుజ స్కంధాలపై వేసుకుంటాం, ఒక చరిత్రకారుడుగా,సామాజిక ఉద్యమకారుడుగా రాష్ట్రమంతా తిరిగి అన్ని కులాలను ఏకం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసే బాధ్యత మీరు తీసుకోవాలని, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, టీజేఆర్ సుధాకర్ బాబు,మాజీ మంత్రి,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను కోరారు. కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధాకర్ బాబు, ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో పార్టీ, కులం, మతం చూడకుండా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తే, నేడు కూటమి పాలనలో పథకాలు మాట ఎలా ఉన్నా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించే కార్యక్రమం ప్రధానంగా తీసుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రల కుతంత్రాలు చేసిన మా అంతిమ లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్ రాజా,ప్రత్తిపాడు నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- అధిక సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ శ్రేణులు
- పేదలకు నూతన వస్త్రాలు అందజేత

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12;** రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మండల కన్వీనర్, చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు పార్టీ సీనియర్ నేతలు చల్లా ప్రభాకరరావు, యనమదల నాగేశ్వరరావు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, నెక్కంటి వెంకట్రాయుడు, నామాల శ్రీనివాస్, చల్లా వెంకట సుబ్రహ్మణ్యం, నల్లి రాజు, కొడమంచిలి హరీష్ కుమార్, సర్పంచ్ నేలపూడి లావణ్య, ఉప సర్పంచ్ చల్లా సీతా మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవానీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడి ఎన్నికలు హామీలు అమలు జరిగేలా చూడాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. అలాగే 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, పార్టీ నేత చల్లా ప్రభాకరరావు సమకూర్చిన నూతన వస్త్రాలను ఈసందర్భంగా పార్టీ శ్రేణులు పేదలకు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి అందరూ ర్యాలీగా వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మోటుపల్లి వెంకన్న, పాలంగి ఉమాదేవి, చల్లా నానాజీ, నాయుడు ప్రసాద్, పెంటపాటి వెంకట్రావు, తోరాటి గోవిందు, గుత్తుల శ్రీనివాస్, నాతి కుమార్ రాజా, చల్లా భూషణం, కోలా నాని, పిల్లి ధనరాజు, గుత్తుల జయరాజు, గోపు నాగు తదితరులు పాల్గొన్నారు.

## తితిదే వార్షిక సత్కారం అందుకున్న కాళ్ళకూరికి ఘన సత్కారం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 12;** తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో మార్చి10 వ తేదీన టీటీడీ వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సులో ఆరోసారి వార్షిక సత్కారం అందుకున్న ప్రముఖ శైవాగమ పండితులు, భట్టివిక్రమార్కేశ్వర ఆలయ ప్రధానార్చకులు కాళ్ళకూరి సూరిపండును ఆలమూరు వాసవీ వనితా క్వీన్స్ క్లబ్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో సూరిపండు దంపతులను వారంతా దుశ్సాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తితిదే సత్కారం దక్కడం సూరిపండుతో పాటు ఆలమూరుకు సైతం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వెత్సా రాధిక,కార్యదర్శి కంచర్ల శారద, కంచర్ల మల్లిక, కంచర్ల స్వాతి, వెత్సా సునంద,వెత్సా లక్ష్మీ శ్రీనివాస్ తో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో వంటగ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి




- పుకార్లు నమ్మవద్దు
- వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక నియంత్రణ కేంద్రం ఏర్పాటు

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 12:** మధ్యప్రాచ్య దేశాలలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వంటగ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా సంయుక్త కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. సోషల్ మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఆర్. రాజుతో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వంటగ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితి మరియు వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా గ్యాస్ నిల్వలు తగ్గిపోతాయని, ధరలు పెరుగుతాయని సోషల్ మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. జిల్లాలో వినియోగదారుల అవసరాలకు సరిపడా వంటగ్యాస్ నిల్వలు వివిధ చమురు సంస్థలకు చెందిన 45 డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన బుకింగ్ విధానం ప్రకారం గృహ వినియోగదారులకు ప్రాధాన్యతతో గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రోజుకు సగటున 11 వేల సిలిండర్ల అవసరం ఉండగా ప్రస్తుతం డీలర్ల వద్ద 14 వేల 756 సిలిండర్లు నిల్వగా ఉన్నాయని తెలిపారు. మొదట బుక్ చేసిన వారికి ముందుగా అందించే విధానంలో సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రోజువారీ నిల్వలు, బుకింగ్, పంపిణీ వివరాలను పారదర్శకంగా ఏజెన్సీల వద్ద ప్రదర్శించాలని డీలర్లను ఆదేశించామని తెలిపారు. అలాగే ఉప కలెక్టర్లు, తహశీల్దారులు జిల్లాలోని 21 మండలాలలో గ్యాస్ ఏజెన్సీలను నిరంతరం తనిఖీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.

సిలిండర్ల పంపిణీకి సంబంధించి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నియంత్రణ కేంద్రం ఫోన్ నంబర్ 8886903611 కు తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. విశాఖపట్నంలో ఉన్న బాటిలింగ్ కేంద్రాలలో సిలిండర్ల నింపే ప్రక్రియ పూర్తి సామర్థ్యంతో జరుగుతోందని, జిల్లాకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని చెప్పారు. గృహ వినియోగదారులతో పాటు సంక్షేమ వసతి గృహాలు, ఆసుపత్రులకు కూడా ప్రాధాన్యతతో గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వంటగ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, ప్రభుత్వ అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని, పుకార్లను నమ్మి అనవసరంగా సిలిండర్లు నిల్వ చేసుకోవద్దని సంయుక్త కలెక్టర్ అపూర్వ భరత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

